10 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్‌రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 19—12—41 | సంచిక 51

## * నెల్లూరు గలాటాలు *

### తిరిగీ ఘోరహత్యలు

హత్యలు — కత్తిపోట్లు — ఇండ్లదహనాలు — దోపిళ్ల — అధి కారులు నాయకులు శాంతి ప్రయత్నాలు — ప్రజలలో భయము.

★ మాప్రత్యేక విలేఖరి ★

## 12 తేది:

కాకర్లవారివీధిలో 13 దిన ఒకహిందువునకు ఒకమహమ్మదీయునికి జగడం వచ్చింది. కాకర్ల వెంకటప్పయ్యను, మరియిద్దరిని ఈసందర్భములో అరెస్టుచేసిరి.

★

12 ది సాయంత్రం రాయజీవీధి తిప్పరాజు వారివీధి కలిసేచోట కొత్తహాలులో నౌకరిచేయు చుండు బి. శ్రీనివాసులు అనువానిని కొందరు హిందువులు పొడిచిరట. కాలిమీద మంచిదెబ్బ లింది. రక్తము కారింది.

●

## 13 తేది:

రాయిజీవీధిలో డా॥ రాజగోపాలాచారి కారు మీద సాయంత్రం కొందరు ముసల్మానులు రాళ్లు రువ్విరి.

●

## 14 తేది:

కాలుబట్టలమ్ముకొనే పఠయాలీ మహమ్మదీ యుణ్ణి, కో-ఆపరేటివ్ బ్యాంకికి దక్షిణంగా 14-12-41 ది సాయంత్రం 4 గంటలకు కొట్టబ డెను. మంచిదెబ్బలు తగిలినవి. రక్తముకూడా వచ్చినది.

★

కాపువీధి మజ్జిగ సీతారెడ్డి అనుక్రవాడు 14 ది సాయంత్రం 3 గం॥కు శిఖరంవారివీధిలో సైకిలుమీద వస్తుండగా ఇద్దరు ముస్లిములు కత్తులతో తరిమిరట. సైకిలు వదిలివేసి పరు గెత్తుచుండగా రాళ్ళతో రువ్విరట. కాలికి దెబ్బతగి లినది. ఇంతలో రిజర్వువచ్చింది. సీతయ్య తనసైకి లు తీసుకొని వచ్చినాడు.

★

ఒక పల్లెటూరు బ్రాహ్మణుడు బజారునుండి జండావీధికిపొయ్యే బంకకలో పోవుచుండగా కొందరుముస్లిములు వానిని కొట్టిరట కొట్టిదెబ్బలు తగిలినవి. అపాయంలేదు.

★

చిన్నబజారులో కాకర్లవారివీధికి ఎదురుగా నుండే మకామువద్దనుండి రా॥ సా॥ రాచపూటి రామలింగంశెట్టిగారు పోతుండగా ఒక ఎలె క్ట్రిక్ బల్బును ఎవరో విసిరిరట. అది శెట్టిగారికి వెనుక పడి పగిలిందట. అపాయం తప్పింది.

★

అత్తిలోట అగ్రహారంలో 14 ది ఉదయం చిట్టిచాపలు అమ్ముకొను ముస్లిమును కొట్టిరట. తీవ్రమైన దెబ్బలులేవు.

★

చాకలివీధిలో రాత్రి 8-30 ల మీదట ముస్లి ముల శ్రేణులనుండి రాళ్ళుపడినవట. తర్వాత హిందూ వీధులలో సోడాబుడ్లు పడినవట. గలా టా ఎక్కువఅయింది. ముస్లిములు హిందువులు గుంపులుచేరిరి. ఇంతలో పోలీసులువచ్చి చెదర గొట్టిరి.

●

## 15 తేది:

15 ది ఉదయం తిరుగా చాకలివీధిలో గల భాజరిగింది. ముత్తుకూరుబస్ క్లీనరు మహమ్మదీ యుడు పోతుండగా వీపుమీద రాయిదెబ్బ తగిలింది. గలాటా అయింది. పోలీసులువచ్చి కా వలా ఏర్పరిచిరి.

★

### కత్తిపోట్లు

15 దిమధ్యాహ్నం 12 ఘంటలకు ఆత్మకూరు బస్‌స్టాండుకు పడమట కోరాయివద్ద అబ్దుల్ ఖాదర్ అనే మహమ్మదీయుని పొడిచిరి. అతడు కశారిపాళెం వద్దకుపోయి పడిపోయెను. స్టేషనుకు తీసుకొనిపోయిరి. అచటనుండి ఆసు పత్రికి తీసికొనిపోబడెను. వెంటనే మరణించెను.

★

సాయంత్రము 3 ఘంటలప్పుడు బజారులో పోలీసుస్టేషనుకు దక్షిణపుతట్టు, నొక సంస్కృత విద్యార్థి గుండు యజ్ఞనారాయణ అనువానిని పొడిచిరి. మంచిదెబ్బ. అపాయంలేదు. 4½ నుండి బజారు మూయబడినది.

★

సాయంత్రం షుమారు 4-30 లకు బజారులో చంద్రా-అండ్‌కో ఎదుట జపానుషాపువద్ద ఆత్మ కూరు సుబ్బయ్యశెట్టి అను 60 ఏండ్ల వృద్ధవైశ్యు ని బిసువాతో రెండుపోట్లు పొడిచిరి. రెండవ దెబ్బకు బిసువాను శరీరములోనే వదలివేసి పారి పోయెను. హత్యజరిగిన షుమారు 30 నిముసములకు అతడు మరణించెను.

★

ఇదిజరిగిన షుమారు 10 నిముసములకు అబ్దుల్ గఫార్ అను ముస్లిమును చిన్నబజారులో కత్తితో పొడిచిరి. 4-5 చోట్ల మంచిగాయములు తగిలి నవి. వెంటనే ఆసుపత్రికిగొనిపోయిరి.

★

మధ్యాహ్నం 12½ లకు చాకలవీధి నివాసి పి. ప్రతాపసింగు అను మిషనుస్కూల్ స్కూల్ ఫైనలు విద్యార్థి పరీక్షకుపోయి బయటకురాగా పోలీసులు అరెస్టుచేసిరి.

★

15 తేది రాత్రి జండావీధి కొమాటివీధి కలియు చోట స్రేలుడు ఉపకరణం ఒకటి పగిలినది. దైవవశమున సరి పడివీధిలో ప్రేలినందున ఎవరికిని అపాయంలేదు.

★

రాత్రి 10 గంటల మీదట కొమాటివీధిలో దువ్వూరి రామమూర్తి, కేశవరాంలాలా గారి ఇం డ్లను పోలీసులు సోదాచేసిరి. మగవారు లేరని తె లుప బడినను, తలుపులు తీయించి సోదాచేసిరి. ఏమీ దొరకలేదు.

★

14 ది కరోడావీధిలో నొకముసలమ్మ తన ఇంటిలో దోసెలుపోసి అమ్ముకొనుచుండినది. ఒక మహమ్మదీయుడు ముందువచ్చి దబ్బిచ్చి ఒక దోసెకొనుక్కొనిపోయెను. వెంటనే 5, 6 మందిముస్లి ములు ఆమె అంగడిమీదపడి దోచుకొనిపోయిరి.

★

18 ది రాత్రి పకీరియాబస్సు మద్రాసునుండి స్టాండువద్ద దింపకుండా బారకాసులో దింపింది. బస్సులో హిందూస్త్రీలుండిరి. వారిచుట్టూ ముస్లి ములు చుట్టుకొనిరట. అప్పుడే ప్రాశేషనరీ సబ్ యిన్‌స్పెక్టరుగారు ఆదారిన వచ్చి వారిని ట్రంకు రోడ్డుకు గొనిపోయి బండ్లెక్కించెను.

ఈ విషయంలో మహబూబ్‌ఖాన్ గారు కఠినచర్య పుచ్చుకోవాలె.

★

15 తేది రాత్రి టౌన్ పోలీసు సర్జంటు దేవరాజులు జిల్లాబోర్డు ఇంజనీరు దురానీగారి కారు నెం 81 దు గలది లైట్లులేకుండా తిరుగు చుండినందుకు చెక్ చేసిరి.

## 16 తేది:

ముత్తుకూరుగేటు సమీపంలో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ సమీపంలో నొక మహమ్మదీయుని ఎవరోపొడిచివేసిరనియు, శవముకనబడలేదనియు వదంతిఉన్నది. శవములేదు. అచటరక్తపుజాడలు కనిపిస్తున్నవట కాని రిపోర్టులేదు.

★

ఉదయం షుమారు 10 ఘంటలప్పుడు సవాలు పేట గరల్సుస్కూలు సమీపంలో ఖాదర్ అను నొక లెట్టుగొల్లసాయబును ఎవరో కత్తితో పొడిచిరట. స్వల్పమైన గాయము తగిలింది. ప్రక్కన కొంతదూరంలోవుండిన యానాదివానిని అరెస్టుచేసినట్లు వార్త.

★

సంతపేట కాపురస్తుడు పి. వరదరాజన్ అను వరదు సా 4 గం॥కు శిఖరంవారివీధిగుండా పో తుండగా దుండగీండ్రు రాళ్ళతోకొట్టిరి ముఖము మీద మంచిదెబ్బలు తగిలినవి.

★

పడమటనుండి వస్తున్న పొట్లపూడి కాపురస్తుడు మారంరెడ్డి సుందరరామిరెడ్డి లే 12 ది గాలోలు బస్సుదిగి పత్తేఖాన్ పేటమీదుగా మూలపేటకు పోవుచుండినపుడు, కొందరు ముస్లిములు క్రింద పడద్రోసి కొట్టిరట. ఇంతలో కొందరు హిందు వులు పరుగెత్తగా పారిపోయిరట.

★

15 దిన హత్యకాబడిన అబ్దుల్ ఖాదర్, ఆత్మకూరు సుబ్బయ్యశెట్టిగార్ల శవములను ఊర్వ పములో గొనిపోయి సంస్కారము చేయబడెను.

★

ట్రావర్సుపేటలో నొకయిల్లు తగులబడ్డది.

★

ఈ రాత్రి మూలాపేటలో నొకముసల్మా నులయిల్లు (దానిలో హిందువులు కాపురముండిరి) తగులబడినది.

●

## 17 తేది:

ఉదయం పెద్దబజారులో కొమాటివీధి సమీ పంలో ఒక ముసల్మాను హిందూ స్త్రీ మీద జట్కాబండిని పోనిచ్చెను. బండిలోఇద్దరు ముస ల్మానులుండిరి. బండిని స్టేషనుకు తీసికొనిపోయిరి.

★

17 ది మధ్యాహ్నం బారకాసులో డిస్ట్రిక్టు బోర్డు ఆఫీసువద్ద వకీల్ నేలనూతల సుబ్బ రాయుడుగారి గుమాస్తా కోట సీతారామయ్యను కత్తితో పొడిచిరి. ప్రాణాపాయములేదు.

★

ఆత్మకూరు సుబ్బయ్యశెట్టిని హత్యచేసిన సం దర్భమున 17 దిన నన్నే జాన్ అనువరడు అరెస్టు చేయబడెను.

★

17 ది సాయంత్రము సర్వేపల్లికాల్వగట్టున, ముత్తుకూరుగేటుకు ఒకమైలుదూరంలో గుర్తు పట్టజాలని ఒక శవము గొంతుకోయబడి, పడి వుండెను. దానిని పోలీసులు ఆసుపత్రికి తెచ్చారు.

★

ఇంతకుపూర్వము ఒక కేసులో చిక్కుకొని యుండిన బోయిరెడ్డి అనువానిని అరెస్టు చేయు టకు యిద్దరుపోలీసులు 17 తేది సాయంత్రము మూలపేటకుపోగా వారిని కొట్టిరట.

●

యం. పడివేలుపిళ్లె బారకాసునుండి యీ మధ్య చెంగల్పట్టుజిల్లా అరణికి కాపురంవెళ్లెను.

★

శాస్త్రులవారిమహాలక్ష్మమ్మ (దొడివారివీధి) ఇంట్లో తిరుగా 3 దఫల దొక్కుతలుపులు పోయినవట.

(కొరవ 7-వ పేజీలో)

# SCHEDULE.

| Taluk. | Village. | Survey No. | Area. | Size of the Building | Out Houses. | Date, place and hour of sale. | Boundaries of the building. |
|---|---|---|---|---|---|---|---|
| Atmakur | Nellorepalem | 312/c-1 | 0-34 with five margosa trees. | 30'-6" × 38'-0" containing one central hall 18'-10" × 11'-8", One side room 19'-0" × 6'-0" one rear verandah room 6'-0" × 6'-0" and open verandahs on 3 sides Built with rough stone masonry in line mortar and roofed with Mangalore tiles over bamboo mats and teak reepers over teak wood couples. | Stable:— 25'-4" × 16'-0" divided into two with a middle cross wall. Built with rohgh stone masonry in lime mortar and roofed with pan tiles over teak reepers and palmyrah couples<br>Kitchen:— 13'-6" × 11'-6" Masonry and roofing same as above. | At Nellore-palem on 19th January 1942 3. P. M. | North— 312/B<br>East— Part of 312/C<br>South— Atmakur village boundary<br>West— 312/D |

*District Board Engineer's Office,*
*Nellore.*
Dated 26—11—1941

N. DURRANI,
*District Board Engineer.*

## షెడ్యూలు.

| తాలూకా | గ్రామము | సర్వే నెం. | విస్తీర్ణము | బిల్డింగు సైజు వివరము. | అవుట్ హౌసులు. | వేలము యొక్క తేది గంట, స్థలము. | బిల్డింగు యొక్క సరిహద్దులు. |
|---|---|---|---|---|---|---|---|
| ఆత్మకూరు. | నెల్లూరుపాళెం. | 312/c-1 | 0-34 (5 వేపచెట్లుసహా.) | 30'-6" × 38'-0" ఇందులో ఈ క్రిందిబిల్డింగులుకలవు<br>మధ్యహాలు — 18'-10" × 11'-8"<br>ప్రక్కగది — 19'-0" × 6'-0<br>వెనుక వరండాగది — 6'-0" × 6'-0"<br>మూడువైపుల వరండా.<br>రాతికట్టు టేకుసామాను.<br>పైన మంగళూరుపెంకు. | గాడీఖానా: — 25'-4" × 16-0"<br>రెండుగా భాగించబడియున్నది.<br>మధ్యగోడ.<br>వంటగది: — 13'-6" × 11'-6"<br>పై రెండుగదులకు రాతికట్టు, టేకు, తాటిసామానులు పైన నాటుపెంకు. | నెల్లూరుపాళెములో 19—1—42<br>సోమవారం<br>మధ్యాహ్నం 3 గం. | ఉత్తరము-312/బి<br>తూర్పు-312/సి యొక్క భాగం<br>దక్షిణము-ఆత్మకూరుగ్రామ పొలిమేర.<br>పడమర- 312/డి |

జిల్లాబోర్డు యింజనీరు ఆఫీసు,
నెల్లూరు.
తే 26—11—1941 ది.

యన్. దురాని,
జిల్లాబోర్డు యింజనీరు.

19—12—41

